# MPTC, ZPTC మరియు సర్పంచ్ వార్డ్ మెంబర్ ఎన్నికలు

## ముగ్గురు అంత కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు పోటీ చేయడానికి అనర్హులే.

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ముగ్గురు లేదా అంత కంటే ఎక్కువ పిల్లలు ఉంటే వారు అనర్హులు.
- గతంలో ఈ చట్టానికి సవరణ చేస్తారని ప్రచారం జరిగింది, ఈ నిబంధనను తొలగించా లని డిమాండ్ చేస్తూ ఇటీవలే ఇందిరా పార్క్ వద్ద ధర్నా కూడా చేశారు.
- జనాభా నియంత్రణ, ఒకరు లేదా ఇద్దరు పిల్లలు ఉన్న వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 1995లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ నిబంధనను తీసుకవచ్చింది. నాటి నుంచి నేటి వరకు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ నిబంధన కొనసాగు తోంది.
- పట్టణ స్థానిక సంస్థల్లో ఈ నిబంధనను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తొలగించింది.
- 1995 మే 31 కంటే ముందు ముగ్గురు పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హులు. కానీ 1995 జూన్ 1 నుంచి ముగ్గురు లేదా అంత కంటే ఎక్కువ మంది పిల్లలున్న వారు అనర్హులు.
- ఈ అంశానికి సంబంధించి సవరణ చేయాలని అనుకున్నా... చివరి నిమిషంలో ప్రతిపాదనను ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.

## చట్టంలో మినహాయింపులు, షరతులు

- మొదట కాన్పులో ఒకరు పుట్టి రెండో కాన్పులో ఇద్దరు పుడితే పోటీకి అర్హులే.
- ఒక వ్యక్తి మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు ఉండి ఆమె చనిపోతే ఆయన రెండో పెళ్లి చేసుకుంటే ఆమెకు మరొక సంతానం కలిగితే భర్త ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడు. కానీ ఆమెకు ఒకరే సంతానం కాబట్టి ఆమె పోటీ చేయొచ్చు.
- ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి ముగ్గురు పిల్లలుండి అందులో ఒకరు చనిపోతే ఆ వ్యక్తి ఎన్నికల్లో పోటీచేయడానికి అర్హుడే.
- మహిళకు ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉండి నామినేషన్ల పరిశీలన నాటికి ఆమె గర్భవతి అయి ఉంటే ఆమె ఎన్నికల్లో పోటీ చేయ డానికి అర్హురాలేనని పంచాయతీరాజ్ శాఖ స్పష్టం చేస్తోంది.